క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

దేవరకొండ : అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు దేవరకొండ సీఐ నర్సింహులు తెలిపారు. గురువారం దేవరకొండ మండల పరిధిలోని ముదిగొండ వాగు నుంచి ఇసుకను తరలిస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి రెండు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన ఈట పార్వతమ్మ గురువారం గుండెపోటుతో మృతిచెందింది. దీంతో త్రిపురారం మాజీ సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి మృతురాలు పార్వతమ్మ ఇంటికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేలు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సుమలత, శ్రీను, వెంకన్న పాల్గొన్నారు.

వీఆర్పీ జిల్లా అధ్యక్షుడిగా బాబురాం నాయక్



నియామకపత్రం అందుకుంటున్న బాబురాం నాయక్

దేవరకొండ : వీఆర్పీ (విద్యార్థుల రాజకీయ పార్టీ)నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కేతావత్ బాబురాం నాయక్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు వీఆర్పీ వ్యవస్థాక అధ్యక్షుడు సునీల్ హైదరాబాద్‌లో బాబురాంకు నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాబురాం మాట్లాడుతూ జిల్లాలో విద్యార్థులు ఎదుర్కొటున్న సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తానని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన రాష్ట్ర కమిటీకి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంల ఆస్తి పన్ను చెల్లింపు



ఆర్‌ఓ కళ్యాణికి ఆస్తి పన్ను చెల్లిస్తున్న అధికారులు

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ కు చెందిన గోదాంల ఆస్తి పన్ను గురువారం చెల్లించారు. మున్సిపల్ ఆర్‌ఓ కళ్యాణికి కార్పొరేషన్ గోదాంలకు చెందిన రూ.83,364లను చెల్లించారని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ తెలిపారు. పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తైన సందర్భంగా ఆస్తి పన్ను బకాయిలపై ప్రత్యేక దృష్టిని సారించినట్లు తెలిపారు. ముమ్మరంగా ఆస్తి పన్నులను వసూలు చేయాలని రెవెన్యూ సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు.

బాల సాహిత్య సమ్మేళనంలో ఉపాధ్యాయుడు



బాల సాహిత్య సమ్మేళనంలో ప్రసంగిస్తున్న ఉపాధ్యాయుడు సాగర్ల సత్తయ్య

హాలియా : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఈనెల 29, 30వ తేదీల్లో నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనానికి అనుముల మండలంలోని చింతగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న డాక్టర్ సాగర్ల సత్తయ్యకు ఆహ్వానం అందింది. ఈ మేరకు హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన బాల సాహిత్య సమ్మేళనం సదస్సులో చింతగూడెం హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు డాక్టర్ సాగర్ల సత్తయ్య పాల్గొని ప్రసంగించారు. బాల సాహిత్యంలో పాటించవలసిన భాషా ప్రమాణాలు, వస్తు ప్రమాణాలు, రూప ప్రమాణాల గురించి ఆయన వివరించారు. ప్రతిష్టాత్మకమైన బాల సాహిత్య సమ్మేళనంలో పాల్గొని ప్రసంగించిన సాగర్ల సత్తయ్య పాఠశాలకు చెందిన ప్రధానోపాధ్యాయుడు అబ్బిరెడ్డి వేమారెడ్డి, ఉపాధ్యాయులు శ్యాంప్రసాద్ పాషా, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, మధు, లింగయ్య అభినందించారు.

అన్నదాతకు రక్ష.. భూసార పరీక్ష

- మట్టినమూనా పరీక్షలతో ఎరువులు, పెట్టుబడుల ఆదా
- దేవరకొండ నియోజకవర్గంలో కొండమల్లేపల్లి మండలం ఎంపిక
- రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు



చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో భూసార పరీక్ష కోసం మట్టిని సేకరిస్తున్న వ్యవసాయ అధికారులు

దేవరకొండ : వ్యవసాయంలో ఎరువుల వాడకంపై అవగాహన లేక దిగుబడులు తగ్గి రైతన్నలు కొన్ని సందర్భాల్లో నష్టాలపాలవుతున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకు నేల స్వభావాన్ని తెలుసుకొని అందుకు అవసరమైన విధంగా రైతులు పంటలకు ఎరువులు అందిస్తే మేలంటున్నారు వ్యవసాయ అధికారులు. ఈ అంశాలపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తున్నాయి. జాతీయ సుస్థిర వ్యవసాయంలో భాగంగా వ్యవసాయ శాఖ అధికారులు ఈ మేరకు రైతుల పంట పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లి గ్రామాన్ని ఎంపిక చేసి వ్యవసాయ అధికారులు ప్రయోగాత్మకంగా మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపిస్తున్నారు. అనంతరం రైతులకు భూసార కార్డులను అందించనున్నారు. మట్టి పరీక్షల అనంతరం రైతులు పండించే పంటలకు ఎరువులు, రసాయనాల వినియోగంపై అవగాహన కల్పిస్తారు. కాగా గతంలో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి భూసార పరీక్షలు నిర్వహించారు. ప్రస్తుతం నియోజకవర్గంలోని ఒక మండలాన్ని మాత్రమే ఎంపిక చేశారు.

మట్టి నమూనాల సేకరణ ఇలా..

భూసార పరీక్షలు చేయించుకోవాలనే రైతులు ఎకరాకు నాలుగైదు చోట్ల ఇంగ్లీష్ అక్షరం జెడ్ ఆకారంలో మట్టి నమూనా సేకరించాలి. భూమిలో ఆరు నుంచి తొమ్మిది అంగులాల లోతు నుంచి మట్టిని తవ్వాలి. దాదాపు పదిచోట్ల సేకరించిన మట్టిని నాలుగు భాగాలుగా నేలపై పరుస్తారు. అనంతరం వివిధ పద్ధతుల్లో దాన్ని వేరు చేసి అరకేజీ మట్టిని భూసార పరీక్ష కేంద్రానికి పంపుతారు.

లాభాలు ఇలా..

భూసార పరీక్ష ద్వారా నేల స్వభావాన్ని గుర్తించి అవసరం మేరకు ఎరువులు ఉపయోగించవచ్చు. భూమిలో ఉన్న పోషకాలను తెలుసుకోవచ్చు తద్వారా రైతులు సాగు చేసిన పంట ఆరోగ్యవంతంగా ఉంటుంది. పంట సాగులో తక్కువ పెట్టుబడులు అవసరం పడుతాయి. సాంకేతిక సాగు ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చునని అంటున్నారు.అధికారులు. ప్రస్తుతం చేస్తున్న భూసార పరీక్షలతో ఎరువుల వాడకాన్ని అంచనా వేయడంతో పాటు పరీక్షల కోసం వచ్చే రైతులు తన భూమి వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా ఆయా గ్రామాల్లో ఏ ఏ రకాల ఎరువులు ఎంత పరిమాణంలో అవసరం అనేది స్పష్టంగా అంచనా వేయవచ్చు.దీని వల్ల ఎరువుల వాడకం తగ్గడం మాత్రమే కాకుండా పలు లాభాలు చేకూరనున్నాయి.

అధిక దిగుబడులు సాధించవచ్చు



భూసార పరీక్షలు చేయడం ద్వారా రైతులకు అన్ని విధాల లాభం చేకూరుతుంది. అనవసర ఎరువుల వినియోగం తగ్గి ఖర్చు ఆదా అవుతుంది. పంటలకు అవసరమైన పోషకాలు అందించి నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చు. చిన్న అడిశర్లపల్లి గ్రామంలో భూసార పరీక్షల నిమిత్తం మట్టి నమూనాలు సేకరించి వాటిని పరీక్ష కేంద్రాలకు పంపుతున్నాం. వచ్చే ఫలితాలను బట్టి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇస్తాం.

– శ్రీలక్ష్మి, ఏడీఏ, దేవరకొండ

కనీస వేతనం అమలు చేయాలని వినతి



ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

మిర్యాలగూడ అర్బన్ : ఏరియా ఆస్పత్రిలో పని చేస్తున్న కార్మికులకు జీఓ. నంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని లేకుంటే సమ్మెలోకి వెళ్తామని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస సమరథ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, శానిటేషన్, పేషెంట్‌కేర్, సెక్యూరిటీ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. కార్మికులందరికీ భీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్‌ఐ, పీఎఫ్ అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంల ఏఐటీయూసి నాయకులు సయ్యద్ తో పాటు ఏరియా ఆస్పత్రి కార్మికులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు అందజేత



సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్‌ఐ శంకర్

రామగిరి(నల్లగొండ): శ్రీ సిద్ధేంద్రయోగి కూచిపూడి నృత్య కళా కేంద్రంలో గురువారం వేసవి కాల శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టూటౌన్ ఎస్‌ఐ శంకర్ పాల్గొని నృత్యం నేర్చుకున్నవారికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ కరస్పాండెంట్ లక్ష్మీ నారాయణ, శిక్షకుడు బాలు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని దినాలు పెంచాలి

రామగిరి(నల్లగొండ): ఉపాధి హామీ పథకం పని దినాలు సంవత్సరానికి 200 రోజులకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మన్నెం భిక్షం, గండమళ్ల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండలంలో పలు గ్రామాల్లో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను అధ్యయనం చేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలకు రోజుకు రూ.300 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఆకటి లింగయ్య, పోకల శశిధర్, వేణు, రాములమ్మ ఉన్నారు.

లక్ష్య సాధనకు పట్టుదల, కృషి అవసరం



ఉద్యోగుల అభినందన సభలో పాల్గొన్న ఆర్టీసీ డీఎం పాల్

మిర్యాలగూడ టౌన్ : ప్రతి ఒక్కరిలో పట్టుదల, కృషి ఉంటే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని మిర్యాలగూడ ఆర్టీసీ డీఎం బొల్లెద్దు పాల్ అన్నారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపోలో ప్రతి నెలా ఆదర్శ ఉద్యోగులకు అందజేసే నగదు బహుమతి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రతి నెల డ్రైవర్లు,కండక్టర్లు, మెకానికల్ , శ్రామిక్, ఎలక్ట్రానిక్ విభాగంలో ఆదర్శ ఉద్యోగులుగా ఏప్రిల్ మాసానికి క్యాష్ అవార్డులను 22మంది డిపో నుంచి అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. అవార్డు పొందిన వారిలో కండక్టర్లు బిజి రెడ్డి, డిఎస్ రావు, ఆర్, అచ్చాలి, రివార్డు కండక్టర్లు డిబి రాజు, ఎం. హైమ, డి. చంద్రశేఖర్, జె. రాములు, ఏప్రిల్ క్యాష్ అవార్డు డ్రైవర్లు కె. బాలరాజు, జిఆర్‌కె రెడ్డి, బి. జనార్దన్, కేఎంపీఎస్‌లో రివార్డు డ్రైవర్లు జి.ఆర్.కె. రెడ్డి, ఎండి బషీర్ హమీద్, వై. అంజనేయులు, ఎస్. రామాచారి, కె. లింగయ్య, పి. శ్రీనివాస్, జి. బాబు రావు, సైదయ్య, పి. వెంకన్న, ఎస్‌కె దశీబు, మెకానికల్ విభాగంలో పి.సైదయ్య, శ్రామిక్ విభాగం నుంచి జి.వై. కొండల్‌లు క్యాష్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ భారతీబాయి, ఎంఎఫ్ పుష్పాల యాదగిరిలతో పాటు ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు తదితరులున్నారు.

భక్తి శ్రద్ధలతో సిరిమాను ఊరేగింపు



సిరిమానును ఊరేగిస్తున్న భక్తులు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో మహిషాసురమర్ధిని అమ్మవారి ఆలయ జాతరలో భాగంగా గురువారం సిరిమానును ఘనంగా ఊరేగించారు. ప్రధాన పూర వీధుల గుండా అమ్మవారి ఆలయానికి భక్తిశ్రద్ధలతో సిరిమానును తీసుకొచ్చారు. ముందుగా పోతురాజు భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిసాసురమర్ధిని అమ్మవారి జాతరలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, నల్లగొండ పార్లమెంటు అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్‌నాయక్, స్కైలాబ్ నాయక్, పాదిల శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన భాగవత సప్తాహం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న వేద పండితులు, హాజరైన భక్తులు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని అక్కినేపల్లి లక్ష్మణవు–శ్రీదేవి స్వగృహంలో ప్రముఖ ప్రవచనకర్త శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య స్వామి వారి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహం వేడుకలు గురువారం ముగిశాయి. చివరి రోజు ఉదయం ఆరాధన పూర్తయిన తర్వాత సుదర్శన నరసింహ యజ్ఞం, మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సహిత వేంకటేశ్వర స్వామి, సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఏడు రోజులపాటు భాగవత ప్రవచనాలు అందించిన శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్యులను భక్తులు ఘనంగా సత్కరించారు.

సూచిక బోర్డులేవీ..?



బాలాజీనగర్‌కు వెళ్లే రోడ్డు మార్గంలో ప్రమాదకరంగా ఉన్న మూలమలుపు



దుగ్యాలకు వెళ్లే రోడ్డు మార్గం ఇలా..



మల్లాపురం గ్రామానికి వెళ్లే రోడ్డు..



కేశంనేనిపల్లి గ్రామానికి వెళ్లే మార్గం..

పెద్దఅడిశర్లపల్లి : హైదరాబాద్–నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిని ఆనుకొని ఉన్న పీఏపల్లి మండలంలోని పలు గ్రామాలకు వెళ్లే రహదారుల మలుపులు ప్రమాదాలకు నిలయాలుగా మారాయి. మూల మలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్ల వెంట చెట్లు ఏపుగా పెరగడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సూచిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

విత్తనాల కొనుగోళ్లలో జాగ్రత్తలు అవసరం



కొండమల్లేపల్లి : మాట్లాడుతున్న ఏడీఏ శ్రీలక్ష్మి



డిండి : ఎర్రారంలో అవగాహన కల్పిస్తున్న ఏఈఓ సాయితేజ



ఫర్టిలైజర్ షాపును తనిఖీ చేస్తున్న ఏఓ నాగేశ్వరరావు



చింతపల్లి : హోమంతాలపల్లిలో అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

మిర్యాలగూడ : రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ సరిత అన్నారు. గురువారం మండలంలోని ఊట్లపల్లిలో రైతులకు అవగాహన కల్పించి మాట్లాడారు. విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు తీసుకోని పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపరుచుకోవాలని రైతులకు సూచించారు. రైతులు లైసెన్స్ కలిగిన విత్తనాల దుకాణాదారుల వద్ద మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని, లాట్ నంబర్లు, విత్తన ప్యాకెట్ లేబుళ్లను చూసుకోవాలని, బీటీ 3పత్తి విత్తనాలకు ప్రభుత్వ అనుమతి లేదని, ఆ విత్తనాలను విక్రయించినా, సాగు చేసినా చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జీలుగు 30కేజీల బ్యాగ్ రూ.1116, జనుము 40కేజీల బ్యాగ్ రూ.1448, పిల్లి పెసర 20కేజీలు రూ.1084 ధరకు లభిస్తున్నందున రైతులు అన్నారం, మిర్యాలగూడ పీఏసీఎస్ కేంద్రంలో, నందిపాడు టీఎస్ సీడ్స్ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున రైతులు తమ పట్టాదారు పాస్‌పుస్తకం జీరాక్స్, ఆధార్‌కార్డు జీరాక్స్ తీసుకెళ్లి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

డిండి : రైతులకు నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరావు డీలర్లను హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని కందుకూర్, శాంతిగుడెం గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. విత్తనాల ధరల పట్టికను షాపులో ప్రదర్శించాలని, స్టాక్ ఎంట్రితోపాటు విత్తనాలు కొనుగోలు చేసిన రైతుల వివరాలు సక్రమంగా రికార్డులో నమోదు చేయాలని ఆయన సూచించారు. వానాకాలం సాగుకు మండల కేంద్రంతోపాటు తవక్లాపూర్ సొసైటీలో వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లా ఉన్నతాధికారులాదేశాల మేరకు మండల పరిధిలోని ఎర్రారంలో పత్తి విత్తనాల కొనుగోలుపై ఏఈఓ సాయితేజ రైతులకు అవగాహన కల్పించారు.

నిబంధనల మేరకే విత్తనాలు విక్రయించాలి

కొండమల్లేపల్లి : లైసెన్స్ కలిగిన విత్తన దుకాణదారులు ప్రభుత్వ నిబంధనల మేరకే విత్తనాలు విక్రయించాలని ఏడీఏ శ్రీలక్ష్మి సూచించారు. గురువారం కొల్‌ముంతలపహాడ్ రైతు వేదికలో కొండమల్లేపల్లి, పీఏపల్లి మండలాల విత్తన, ఎరువుల దుకాణ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. డీలర్లు స్టాక్ రిజిస్టర్ నిర్వహించాలని, విత్తన ప్యాకెట్లపై తప్పనిసరిగా జెనటికల్ ఇంజనీరింగ్ అప్రూవల్ కమిటీ నంబర్ ఉన్న విత్తన ప్యాకెట్లనే విక్రయించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన పత్తిన విత్తన ప్యాకెట్ ధర రూ.864 తెలియజేసే ఫ్లెక్సీని దుకాణం ఎదుట ఏర్పాటు చేయాలని అన్నారు. ఎరువులను ఈ–పాస్ యంత్రం ద్వారా మాత్రమే అమ్మాలన్నారు. ఈ సమావేశంలో ఏఓలు వెంకటేశ్వర్లు, రావుల పాండు, ఏఈవో సర్దార్, డీలర్లు ఆంజనేయులు, విటల్, రమేశ్, వెంకటేశ్వర్లు, నీల విజయ్, శ్రీనివాస్, జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : రైతులు పత్తి విత్తనాల కొనుగోళ్లలో తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి శ్రావణ కుమారి సూచించారు. గురువారం మండ పరిధిలోని హోమంతాలపల్లి, ధైర్యపురితండా, దేన్యతండా, కుర్మేడు, వర్కాల గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ లైసెన్స్ పొందిన దుకాణాల్లో మాత్రమే రైతులు విత్తనాలు కొనుగోలు చేసి రశీదు పొందాలన్నారు. రైతులు విధిగా సర్వే నెంబర్ల వారిగా పంటలను నమోదు చేసుకోవాలన్నారు. ఆమె వెంట ఏఈఓలు అరుణ, నర్సింహ, మధు, మాధురి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల పెంపు తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి



మాట్లాడుతున్న పాగుల సైదులు

మిర్యాలగూడ టౌన్ : రిజర్వేషన్లు పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పాగుల సైదులు గౌడ్ అన్నారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు 42శాతం పెంచిన తరువాత స్థానిక సంస్థలకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వేముల రామకృష్ణ, దాసరాజు శివ, ప్రసాద్, రమేష్ ఉన్నారు.

కార్మికవర్గ ఐక్యతతో ఉద్యమిద్దాం



హాలియా : కేక్ కట్ చేస్తున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు, కార్మికులు

హాలియా : కార్మిక చట్టాల సవరణ పేరుతో కార్మికుల శ్రమ దోపిడి చేస్తూ పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై కార్మిక వర్గం అంతా ఐక్యతతో ఉండి ఉద్యమించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అవుతా సైదులు అన్నారు. సీఐటీయూ ఆవిర్భవించి 54ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం హాలియా పట్టణంలో సీఐటీయూ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్‌కె సయ్యద్ హుస్సేన్, నాయకులు ఏ సుబ్బు మియా, అన్నెపాక శ్రీను, తోటిపల్లి వెంకటయ్య, అనుముల అంజి, లింగయ్య, శంకర్, ఆంజనేయులు, ఈదయ్య, సైదమ్మ, రజిత, వెంకటమ్మ పాల్గొన్నారు.

ఘనంగా సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీ పైలాన్‌కాలనీలోని దొడ్డికొమరయ్య భవనంలో సీఐటీయూ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆ సంఘం జిల్లా నాయకులు బషీర్ ఆధ్వర్యంలో స్థానిక సంఘం అధ్యక్షకార్యదర్శులు జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. సీఐటీయూ ఆవిర్భావం గురించి వక్తలు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బండారి వెంకటేశ్వర్లు, గుజ్జల కొండలు, సీపీఎం శాఖ కార్యదర్శి బత్తుల గోవిందు, సహాయ కార్యదర్శి యూసుఫ్, ఆనంద్, దాసరి హనుమంతు, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడికి ఆర్థిక సాయం అందజేత



రామాంజనేయులుకు ఆర్థిక సాయం అందజేస్తున్న బాల్యమిత్రులు

హాలియా : అనుముల మండలంలోని హజారిగూడెం గ్రామానికి చెందిన రామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆయన చిన్ననాటి స్నేహితులు గురువారం పరామర్శించి రూ. 50వేల ఆర్థిక సాయం అందజేశారు. హాలియా పట్టణంలోని నిర్మల ఉన్నత పాఠశాలకు చెందిన 2006–07 పూర్వవిద్యార్థులు ఆత్మీయసమ్మేళనాన్ని ఈనెల 14న నిర్వహించారు. ఆ సమయంలో తమతో పాటు చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు రామాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు తమతోటి స్నేహితుల ద్వారా సేకరించిన విరాళాల మొత్తం రూ. 50వేల నగదుతో పాటు వీల్ చైర్, బెడ్, ఎయిర్ బెడ్‌ను రామాంజనేయులుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మస్తాన్, ముక్కోజు నగేష్, గోపిశెట్టి సైదులు, జూపల్లి వెంకటేశ్వర్లు, చాపల మహేష్, అనుముల శంకర్, కృష్ణనాయక్ తదితరులు ఉన్నారు.